మార్పు కోసం ...

# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

ప్రచురణ : హైదరాబాద్, ఖమ్మం, అమరావతి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి/ చీఫ్ ఎడిటర్ : జి. శ్రీధర్ /సంపుటి

విలేకరులు కావలెను

హైదరాబాద్, అమరావతి
కేంద్రాలుగా
నడుపబడుతున్న
మరో ఉదయం
(అక్రిడేషన్ కలిగి ఉన్న)
తెలుగు దినపత్రికకు తెలంగాణ
ఆంధ్ర ప్రదేశ్ లలోని అన్ని జిల్లాలకు
ఇన్చార్జులు, నియోజకవర్గం మండలాలకు
విలేకరులు కావలెను

మరిన్ని వివరాలకు సంపాదించండి

సెల్:9154842842




## స్కిల్ కేసులో చంద్రబాబుకు భారీ ఊరట

### రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు

మధ్యంతర బెయిల్‌పై ఉన్న ఆంక్షలు తొలగింపు ఆరోగ్య నివేదికలను ఏసిబి కోర్టుకు సమర్పించాలని ఆదేశం

యధావిధిగా రాజకీయ కార్యకలాపల్లో పాల్గొనే వెసలుబాటు

విజయవాడ,నవంబర్20(మరోఉదయం న్యూస్):

# అయోధ్య వేళ మరో దీపావళి




జనగామ/జగిత్యాల,నవంబర్20 (మరోఉదయం న్యూస్

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే డిసెంబర్ 3న మరోసారి దీపావళి జరుగుతుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. జనవరిలో అయోధ్య రామ మందిరం ప్రారంభం అయ్యే సమయంలో మూడోసారి దీపావళి వస్తుందని అన్నారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లిలో తెలంగాణ బీజేపీ నిర్వహించిన బహిరంగ సభకు అమిత్ షా హాజరై మాట్లాడారు. అంతకుముందు జనగామ జిల్లా కేంద్రంలో కూడా అమిత్ షా మాట్లాడారు. స్థానిక ప్రెస్టన్ మైదానంలో జరిగిన సభలో జరిగిన బీజేపీ విజయ సంకల్ప సభలో అమిత్ షా మాట్లాడుతూ.. అసదుద్దీన్ ఓవైసీ, ఇతర నాయకులకు భయపడి కేసీఆర్ సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాన్ని విస్మరించారని ఆరోపించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించి చూపిస్తామని చెప్పారు. బైరాన్ పల్లిలో రజాకార్ల చేతిలో అమరులైన వారికి నివాళులు అర్పిస్తున్నామని చెప్పారు. అక్కడ అమరుల కోసం స్మారక స్థూపాన్ని నిర్మిస్తామని చెప్పారు. గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ జనగామకు ఇచ్చిన పాలిటెక్నిక్ కాలేజీ హామీ నెరవేరనేలేదని అన్నారు. అప్పుడు ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఇప్పుడు వచ్చిన బీఆర్ఎస్ అభ్యర్థి భూ కబ్జాలకు పాల్పడే వాళ్లేనని అమిత్ షా విమర్శించారు. బీజేపీని గెలిపిస్తే ఉచితంగా అయోధ్య యాత్ర చూపిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. జనగామలో జరిగిన ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పాల్గొని ప్రసంగించారు. 'అయోధ్య రామ మందిరం జనవరిలో ప్రాణ ప్రతిష్ట చేయబోతున్నారు. బీజేపీని గెలిపిస్తే ఉచితంగా అయోధ్య యాత్ర చేపిస్తాం. తెలంగాణలో బీజేపీ వస్తే అవినీతికి పాల్పడిన అందరినీ జైలుకు పంపుతాం. పార్లమెంట్ నిర్మించిన మోదీ దేశ గర్వాన్ని పెంచిన నాయకుడు. ప్రధాని మోదీ కృషితో చంద్రయాన్ ముద్దాడిన ఘనత మనది. మిషన్ కాకతీయ అంటేనే కమీషన్. 4 శాతం ముస్లిం రిజర్వేషన్ తీసేసి ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచుతాం. 2024లో మరోసారి మోదీని ప్రధానిని చేద్దాం.' అని ప్రజలకు అమిత్ షా పిలుపునిచ్చారు.

# ఆటో డ్రైవర్లను ఆదుకుంటాం

## ఫిట్‌నెస్ ఛార్జీలు, సర్టిఫికెట్ జారీలను మాఫీ చేస్తా

### మానకొండూరు సభలో సీఎం కెసిఆర్ హామీ



కరీంగనర్,నవంబర్20(మరోఉదయం న్యూస్):

తెలంగాణలోని ఆటో డ్రైవర్లకు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శుభవార్త చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆటోలకు సంబంధించిన ఫిట్‌నెస్ ఛార్జీలు, సర్టిఫికెట్ జారీలను మాఫీ చేయనున్నట్లు ప్రకటించారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఎవరినీ వదలకుండా ప్రతి ఒక్కరికీ సహాయం చేశాం. ట్రాఫిక్ పోలీసులు పొద్దాక పొగలో ఉంటరు కాబట్టి శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొంటరు. భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా ఒక్క తెలంగాణలోనే 30శాతం అలవెన్స్ వారి వేతనంలో ఇస్తున్నాం. భారతదేశంలో హోంగార్డులకు అత్యధిక వేతనం ఇచ్చే రాష్ట్రం తెలంగాణనే. ఎక్కడ కూడా ఇంత ఇవ్వరు' అన్నారు.ఆటోరిక్షా పోరగాళ్లు ఉన్నరు. వాళ్లకు నేను ఇవాళ శుభవార్త చెబుతున్నాను. వారికి ఆదాయం వచ్చే తక్కువ. నరేంద్ర మోదీ విపరీతంగా డీజిల్ ధర పెంచేటట్టు చేసిండు. దేశవ్యాప్తంగా ఆటో రిక్షా కార్మికుల దగ్గర ముక్కుపిండి పన్ను వసూలు చేస్తరు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాంగనే పన్ను రద్దు చేసిన. రూపాయి పన్ను లేదు. ఇప్పుడు వాళ్లకు ఏం బాధ ఉన్నదంటే. సంవత్సరానికి కోసారి ఫిట్‌నెస్ చేయించుకోవాలి. ఆ ఫిట్‌నెస్‌కు వెళితే రూ.700 ఛార్జి చేస్తరు. సర్టిఫికెట్ ఇచ్చేందుకు రూ.500 ఛార్జీ వేస్తున్నరు. మొత్తం కలిపి రూ.1200 అవుతుంది. ఈ సారి బీఆర్ఎస్ గవర్నమెంట్ వస్తే ఫిట్‌నెస్ పన్నును రద్దు చేస్తమని ప్రకటిస్తున్నా. కరీంనగర్‌కు నాకు ఏదో శ్రుతి ఉన్నది. కరీంనగర్ భీముడు కమలాకర్ మొన్న అన్నడు. మీకు కరీంనగర్‌కు ఏదో లింక్ ఉన్నది సార్ అన్నడు. లింక్ అయితే ఉన్నదనుకో ఇక్కడి నుంచే పెళ్లి చేసుకున్న. కరీంనగర్ పిల్లనే పెళ్లి చేసుకున్న. నేను కరీంనగర్ ఎప్పుడు వచ్చినా ఏదో స్కీమ్ ప్రకటిస్తున్నా. తెలంగాణ రాష్ట్రంలోని ఆటో కార్మికులకు ఫిట్‌నెస్ ఛార్జి, సర్టిఫికెట్ ఛార్జీలను రద్దు చేస్తాం. తక్కువ ఆదాయం ఉన్న ప్రజలకు అందరికీ అన్నీ చేసుకుంటూ పోతున్నాం' అని సీఎం కేసీఆర్ అన్నారు.

# తప్పుడు ఆరోగ్య నివేదికలతో తప్పుదోవ

వ్యవస్థలను మేనేజ్ చేసి బెయిల్ పొందారు

బెయిల్ పొందడం అంటే..తప్పు ఒప్పు కాదు

బాబుకు బెయిల్‌పై సజ్జల ఆరోపణలు

అమరావతి,నవంబర్20(మరోఉదయం న్యూస్):



చంద్రబాబు తనకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని రిపోర్టులు క్రియేట్ చేసుకొని స్కిల్ డెవలప్ మెంట్ కేసులో రెగ్యులర్ బెయిల్ పొందారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామక్రిష్ణా రెడ్డి ఆరోపించారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో విషయం పరంగా తమకు ఎలాంటి సంబంధం లేదని వారు నిరూపించుకోవడం లేదని అన్నారు. ఎంత సేపూ వ్యవస్థలను మేనేజ్ చేసుకొని ఆరోగ్య సమస్యలు వచ్చాయని చెప్పి కోర్టులను కూడా మభ్యపెడుతున్నారని సజ్జల ఆరోపించారు. చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ ఇవ్వడంపై ప్రభుత్వ సలహాదారు సజ్జల రామక్రిష్ణా రెడ్డి స్పందించారు. తాను మాజీ సీఎం అని, వయసు పైబడిందని చెప్పుకుంటూ సానుభూతి పొందాలని చూస్తున్నారని విమర్శించారు.

# అక్రమ కేసులపై మా పోరాటం ఫలించింది

## త్వరలోనే ప్రజా క్షేత్రంలోకి చంద్రబాబు

### ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

అమరావతి,నవంబర్20(మరోఉదయం న్యూస్)

స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకి బెయిల్ రావడంతో ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు రియాక్ట్ అయ్యారు.చంద్రబాబుకి రెగ్యులర్ బెయిల్ రావడం సంతోషకరమని ఆయన తెలిపారు. న్యాయస్థానాలపై మాకు పూర్తి నమ్మకంతోనే ఇన్ని రోజులు అక్రమ కేసులపై పోరాటం చేశామన్నారు. తప్పుడు కేసులు న్యాయాస్థానాల ముందు నిలబడవని జగన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తెలుసుకోవాలి అని అచ్చెన్న పేర్కొన్నారు. కోర్టులను తప్పుదారి పట్టించే ప్రయత్నాన్ని ఏపీ సీఐడీ మానుకోవాలి అని ఆయన సూచించారు. జగన్ రెడ్డి కళ్లలో ఆనందం కోసం ఇప్పటికీ సీఐడీ బుకాయించడం సిగ్గుచేటు అంటూ ఏపీ టీడీపీ అధ్యక్షుడు మండిపడ్డారు. చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి వాదించేందుకు న్యాయవాదులకు కోట్ల రూపాయిల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని అచ్చెన్నాయుడు ఆరోపణలు చేశారు. జగన్ రెడ్డి నియంతపాలనకు చరమగీతం పాడేందుకు చంద్రబాబు త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి వస్తారు అంటూ ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్న వెల్లడించారు. ఇక పోతే స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ కేసులో చంద్రబాబు నాయుడుకు భారీ ఊరట లభించింది. చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంతో టీడీపీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక, చంద్రబాబు అనారోగ్య సమస్యలతో రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయాలని ఆయన తరఫు న్యాయవాదులు ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దానిపై హైకోర్టులో వాదనలు జరిగాయి. సుదీర్ఘ వాదనలు తర్వాత ఉన్నత న్యాయస్థానం వాదనలు ముగిసినట్లు గురువారం ప్రకటించింది. నవంబర్ 16న తీర్పును రిజర్వ్ చేస్తున్న హైకోర్టు.. ఇవాళ చంద్రబాబు నాయుడుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేస్తున్నట్లు తీర్పు ఇచ్చింది. అయితే రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు ఎలాంటి కండిషన్స్ పెట్టలేదు.. కానీ నవంబర్ 28 వరకు మధ్యంతర బెయిల్‌లో విధించిన షరతులు వర్తిస్తాయని పేర్కొంది. ఇక, ఈ కేసులో చంద్రబాబు తరఫున సిద్ధార్థ లూథ్రా, దమ్మాలపాటి శ్రీనివాస్ వాదించగా.. సీఐడీ తరఫున అదనపు ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి



## చంద్రబాబుకు వచ్చింది బెయిలే..

నిర్దోషి అనే తీర్పు కాదు

మంత్రి అంబటి రాంబాబు

అమరావతి,నవంబర్20(మరోఉదయం న్యూస్)

ఆంధ్ర ప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడికి ఏపీ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. చంద్రబాబుకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నాలుగు వారాల పాటు అనారోగ్యం కారణంగా మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇక, ఇదే కేసులో భాగంగా ఇవాళ ఏపీ హైకోర్టు మరో విచారణ చేసింది. ఈ మేరకు కీలక తీర్పును వెల్లడించింది. రెగ్యులర్ గా చంద్రబాబు నాయుడికి బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇక, ఈ మొత్తం వ్యవహారంపై ఇవాళ ట్విట్టర్ వేదికగా మంత్రి అంబటి రాంబాబు స్పందించారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు వచ్చింది బెయిల్ మాత్రమే.. ఆయనను నిర్ధోషి అని ప్రకటించలేదు అనే విషయం గుర్తు పెట్టుకోవాలని మంత్రి అంబటి రాంబాబు ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. కోర్టు ఇచ్చిన తీర్పును శిరసా వహించాల్సిన టీడీపీ నేతలు తమ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై, పార్టీపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే.. తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. అయితే, చంద్రబాబు నాయుడిపై ఏపీ సీఐడీ అధికారులు ఇప్పటికే 8 కేసులు నమోదు

## కేటీఆర్ సీఎం అయితే..

# హరీష్ ఔట్

బీఆర్ఎస్ నేతలారా.. బిస్తర్ సర్దుకోవాల్సిందే

ఇల్లులేని పేదలందరినీ తెలంగాణ నుండి తరిమేస్తాడేమో

బీసీలంతా బీజేపీవైపు చూస్తున్నారు

బీజేపీ అధికారంలోకి వస్తే రామరాజ్యం స్థాపిస్తాం

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్

ఆదిలాబాద్,నవంబర్20(మరోఉదయం న్యూస్):

కేటీఆర్ సీఎం అయితే%ౌ%. హరీష్ ఔట్ అని, బీఆర్ఎస్ నేతలారా.. బిస్తర్ సర్దుకోవాల్సిందేనన్నారు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్. ఆదిలాబాద్ లో బండి సంజయ్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. కేసీఆర్%ౌ% ఇకపై ఉద్యోగుల సంగతి చూస్తాడట.. ఇల్లులేని పేదలందరినీ తెలంగాణ నుండి తరిమేస్తాడేమో అని ఆయన వ్యాఖ్యానించారు. కేసీఆర్ %ౌ% నిజమైన హిందువైతే ఒవైసీకి బొట్టుపెట్టి హనుమాన్ చాలీసా చదివించు అని ఆయన సవాల్ విసిరారు. మున్నూరుకాపులను మోసం చేసిన వ్యక్తి జోగు రామన్న అని బండి సంజయ్ ఆరోపించారు. బీసీలంతా బీజేపీవైపు చూస్తున్నారని, బీజేపీ అధికారంలోకి వస్తే రామరాజ్యం స్థాపిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా సాత్నాల ప్రాజెక్ట్‌పై చెక్ డ్యామ్‌లను నిర్మించడంలో కూడా విఫలమైందన్నారు. పోరాడేవాళ్లకు ఓట్లేసి గెలిపించకపోతే%ౌ% భవిష్యత్తులో ఏ పార్టీ కూడా పేదల పక్షాన కొట్లాడే అవకాశమే లేదన్నారు.

మార్పు కోసం ...
మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

# సంపాదకీయం

## పోరాట పటిమను కనబర్చలేక చతికిల ..!

ప్రపంచకప్‌ను ఆస్ట్రేలియా ఎగరేసుకుపోయింది. ఆషామాషీగా కాకుండా పక్కాగా, సమిష్టి పోరాటంతో ఆసిస్ ప్లేయర్లు పోరాడారు. వారి పోరాటంతో పోల్చుకుంటే టీమిండియా సభ్యులు ఎక్కడా పోరాటపటిమ కనబర్చలేక పోయారు. లీగ్ దశలో 9, తరవాత సెమీఫైనల్లో కలిపి గత పది పోటీల్లో చూపిన తెగువ ఫైనల్ మ్యాచ్‌లో ఎక్కడా కానరాలేదు. టాస్ ఓడితే ఎలా బ్యాంటింగ్ చేయాలో ముందే నిర్ణయించుకుని ఉంటారు. ఎలా దూకుడుగా ఆడాలో వ్యూహం పన్ని ఉంటారు. కానీ మైదానంలో మాత్రం అలాంటిదేమీ కనబడలేదు. శుభమన్‌గిల్ ఔట్ అయ్యాక కూడా కెప్టెన్ రోహిత్‌శర్మ దూకుడుగా ఆడాడు. మైదానంలో పరుగుల వేగాన్ని పెంచాడు. అప్పుడు రన్ రేట్ 7పైనే ఉంది. దురదృష్టవశాతాత్తు శర్మ ఔట్ అయ్యాక కోహ్లీ, కెఎల్ రాహుల్, సూర్య కుమార్ యాదవ్ ఇలా అంతా విఫలమయ్యారు. శ్రేయస్ అయ్యర్ ఔట్ కూడా అనుమానాస్పదమే. ఇలా ఒకరివెనక ఒకరుగా ఔట్ కావడం గమనార్హం. గట్టిగా పోరాడాలన్న తపన ఎక్కడా బ్యాటర్లలో కనిపించ లేదు. దూకుడు ప్రదర్శించలేక పోయారు. బ్యాంటింగ, బౌలింగ్,ఫీల్డింగుల్లో పూర్తిగా విఫల మయ్యారు. గత పది మ్యాచుల్లో ఆడిన తెగువ, పోరాటం క్కడా కనిపించలేదు. ఓ కల లాంటి పరుగుకు ... పీడకల లాంటి ముగింపు! ఇలా అద్భుత అవకాశం చేజారింది.. ప్రారంభం నుంచి పరుగుల వరద పారించి.. వికెట్ల వేటలో దూసుకుపోయి.. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టి.. పదికి పది మ్యాచ్‌లూ గెలిచి ప్రత్యర్థులకు అందనంత ఎత్తులో నిలిచిన అజేయ శక్తి ఆఖరి మెట్టుపై బోల్తా కొట్టింది. ఆశల పల్లకిలో ఊరేగుతూ అద్భుత ముగింపు కోసం ఎదురుచూసిన అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేస్తూ టీమ్‌ఇండియా వన్డే ప్రపంచకప్ ఫైనల్లో పరాజయం పాలైన తీరు మాత్రం తట్టుకోలేని విధంగా ఉంది. దీంతో క్రికెటర్ల మనసులు ముక్కలయ్యాయి. ఫైనల్ వరకు అప్రతిహాత విజయాలతో దూసుకొచ్చిన టీమిండియాకు ఫైనల్లో పోరాట పటిమ కనబర్చక పోవడం ఆశ్చర్యానికి గురి చేసింది. ఈసారి కప్పు మనదే అన్నంతగా టీమిండియా బలాన్ని ప్రదర్శించింది. అలాంటి అంచనాలను తలకిందులు చేస్తూ రోహిత్ సేనను ఫైనల్లో మట్టికరవడం నిరాశకు గురిచేసేదే. తొలుత బ్యాటింగ్‌లో టీమిండియాను తక్కువ పరుగులకే అవుట్ చేసిన ఆస్ట్రేలియా ఆ తర్వాత సునాయా సంగా లక్ష్యాన్ని ఛేదించి ఆరోసారి ప్రపంచకప్‌ను ముద్దాడింది. టీంఇండియా నిర్ణీత 50 ఓవర్ లలో 240 పరుగులు చేయడానికి అపసోపాలు పడింది. తొలి పది ఓవర్ల ఆటను విశ్లేషిస్తే మూడువందల పరుగులు దాటుతుందని అంచనా వేశారు. నిజంగా అలా జరిగివుంటే కొంతయినా పోరాటం చేసేందుకు బౌలర్లకు అవకాశం ఉండేది. పిచ్ బౌలింగ్‌కు అనుకూలిస్తుందన్న అంచనాలు నిజం చేస్తూ కంగారు బౌలర్లు కట్టడి చేశారు. రోహిత్ శర్మ ధాటిగా ఆడినా శుభ్‌మన్ గిల్ ఆదిలోనే అవుట్ కావడంతో టీమిండియాకు షాక్ తగిలింది. ఓ రకంగా చెప్పాలంటే రోహిత్‌శర్మ వెనుదిరిగడంతో భారత్ కష్టాలు మొదలయ్యాయి. కేవలం 31 బంతుల్లో 47 పరుగులు చేసి రోహిత్ వెనుదిరిగాడు. శ్రేయస్స్ అయ్యర్ ఇలా వచ్చి అలా అవుటైపోవడంతో భారత్ స్వల్ప వ్యవధిలోనే మూడు వికెట్లు కోల్పోయింది. 81 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి టీమిండియా కష్టాల్లో పడింది. పిచ్ నెమ్మదించడంతో బ్యాట్‌పైకి బంతి అస్సలు రాకపోవడంతో విరాట్ కోహ్లీ, రాహుల్ ఆచితూచి ఆడారు. 81 పరుగుల 148 పరుగుల వరకు మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డారు. కనీసం ఒక్క ఫోర్ కూడా కొట్టే సాహసం చేయలేదు. విరాట్, రాహుల్ నెమ్మదించడంతో పరుగులు రావడమే గగనమైపోయింది. ఈక్రమంలో విరాట్ కోహ్లీ వరుసగా అయిదో అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నా కానీ తరవాత ఔటవ్వడంతో ఆశలు నీరుగారాయనే చెప్పాలి. ఎన్నో ఆశలు పెట్టుకున్న సూర్యకుమార్ యాదవ్ కూడా 28 బంతుల్లో 18 పరుగులు చేసి అవుటై టీమిండియా ఆశలపై నీళ్లు పోశాడు. కనీసం 250

పరుగులైనా చేస్తుందనుకున్న భారత్... బౌలర్లు సమర్థంగా బౌలింగ్ చేయడంతో 240 పరుగులకే కుప్ప కూలింది. టీమిండియా బౌలర్లు మ్యాచ్‌ను బలంగానే ప్రారంభించారు. ఆరంభంలోనే వార్నర్ వికెట్ తీసి షమీ శుభారంభం ఇచ్చాడు. ఆ తర్వాత మిచెల్ మార్ష్, స్టీవ్ స్మిత్ కూడా వెంటనే అవుటవ్వడంతో ఆసిస్ 47 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. మ్యాచ్‌లో టీమిండియా బౌలర్లు పట్టు బిగించేలానే కనపడ్డారు. కానీ ట్రానిస్ హెడ్ అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. 120 బంతుల్లో 137 పరుగులతో కంగారులకు మరచిపోలేని విజయం అందించాడు. లబుషేన్.. ట్రానిస్ హెడ్‌కు మంచి సహకారం అందించాడు. అయితే గెలుపు మనదే అన్న భరోసాలో ఉన్న సమయంలో టీమిండియా ఓటమిని 140 కోట్ల మంది భారతీయులు జీర్ణించుకోలేకపోతున్నారు. మనవాళ్లు విజయం సాధిస్తారు.. 20 ఏళ్ల కింద ఆసీస్ చేతిలో ఎదురైన పరాభవానికి బదులు తీర్చుకుంటారని ఎదురుచూసిన వారిని ఓటమి ఎంతో బాధిస్తోంది. అయితే, ఈ మ్యాచ్‌లో 47 పరుగులకే మూడు వికెట్లు తీసిన మన బౌలర్లు.. ఆ తర్వాత ఒక వికెట్ కూడా పడుగొట్టలేక పోయారు. అందుకు కారణం లేకపోలేదు. పగటి సమయంలో మొదట బౌలింగ్‌కు అనుకూలిం చిన స్టేడియం పిచ్.. ఆ తర్వాత పిచ్‌పై తేమ పడేకొద్దీ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారి పోయింది. అనగా ఎండ తీవ్రత తగ్గి చల్లటి వాతావరణ వచ్చే సమయానికి పిచ్ క్రమంగా బ్యాటింగ్‌కు అనుకూలించింది. దీంతో సెకండ్ బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్ ఈజీగా టార్గెట్ చేధించింది. పిచ్‌పై ముందుగానే ఓ అంచనాకు వచ్చిన ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ ఈ కారణంగానే టాస్ గెలిచిన వెంటనే బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో ఆసీస్ బౌలర్లు తమ సత్తా చాటారు. విపరీతమైన స్వింగ్ తిరిగింది. దీంతో భారత బ్యాటర్లు పరుగులు చేయడం ఇబ్బందిగా మారింది. మొత్తంగా రెండు దశాబ్దాల తర్వాతా అదే దృశ్యం 2003 పునరావృతం అయ్యింది.

టోర్నీ ఆరంభం నుంచి ఎంతో అద్భుతంగా ఆడినా ఆఖరికి మిగిలింది నిరాశే. అంతిమ సమరంలో రోహిత్ సేన బోల్తా కొట్టింది. మన ప్రయాణం పడుతూ లేస్తూ సాగి ఉంటే.. అదృష్టం వల్లే మన జట్టు ముందంజ వేసి ఉంటే.. జట్టులో ఏవైనా లోపాలు కనిపించి ఉంటే.. ఆశలు, అంచనాలు తగ్గించుకునేవాళ్లం! కానీ ఎన్నడూ చూడని ఆధిపత్యం.. ఎవ్వరు ఎదురొచ్చినా తగ్గేదేలేదన్నట్లుగా సాగిపోయిన రోహిత్‌సేనను చూశాక.. ప్రపంచకప్పును భారత్ మూడోసారి సాధిస్తుందనే అనుకున్నాం. కానీ ఊహించనిది జరిగింది.. కల చెదిరింది.. కప్పు చేజారింది.. అందుకే ఈ ఓటమి జీర్ణించుకోలేనిది..

# కూకట్పల్లిలో దూసుకుపోతున్న గాజు గ్లాసు ....

## ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్..

**కూకట్పల్లి మరోఉదయం న్యూస్ :**

కె. పి. హెచ్. బి కాలనీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముందుగా డివిజన్ నాయకులు,మహిళా నాయకులు,కార్యకర్తలు హరతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.కె. పి. హెచ్.బి కాలనీ,4త్ ఫేస్, యల్.ఐ.జి పార్క్,15త్‌ఫేస్,ఆర్. టి. ఓ ఆర్టీవో ఆఫీస్ మీదగా 7త్ ఫేస్ బాస్కెట్ బాల్ గ్రౌండ్ వరకు పాదయాత్రను కొనసాగించారు. ఇంటింటికి జనసేన,బిజెపి సిద్ధాంతాలను వివరిస్తూ, కరపత్రాలను పంచుతూనియోజక వర్గం లో అన్ని వర్గాల ఓటర్లను కలుపుకొని పోతూ జనసేన,బిజెపి ఉమ్మడి పార్టీలకు ఒక అవకాశం కలిపించాలని కోరారు.బిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా ఈసారి నేను మీ ముందుకు వస్తున్నాను ఆశీర్వదించండి. కూకట్పల్లి నియోజకవర్గం ప్రజలు మార్పు కోరుకుంటున్నారని,తప్పకుండావిజయం మనదేనని చెప్పారు మీ అమూల్యమైన ఓటును గాజు గ్లాసు గుర్తు మీద వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ భారీ ర్యాలీతో జన సందోహం మధ్య కార్యకర్తలు నినాదాలతో పాదయాత్ర కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అర్బన్ అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్.సూర్య ప్రకాష్ రావు,కె. పి. హెచ్. బి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు,డివిజన్ అధ్యక్షులు గంధం రాజు, షాజహాన్,కొల్లా శంకర్, డివిజన్ నాయకులు,మహిళా నాయ



కులు, జనసేన నాయకులు,వీర మహిళలు, తదితరులుపాల్గొన్నారు.

# ఖమ్మంలో పదికి పది కాంగ్రెస్ గెలవడం ఖాయం : రేణుకాచౌదరి

## సిఎం అభ్యర్థిపై అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది

**ఖమ్మం, నవంబర్20(మరోఉదయం న్యూస్):**

ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఎవరు అడ్డు పడ్డా పదికి పది కాంగ్రెస్ గెలుస్తుందని మాజీ ఎంపీ రేణుకా చౌదరి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. "సీఎం పదవిని చాలా మంది ఆశిస్తారు... గెలిచి వచ్చిన వారి హక్కు ... హై కామాండ్ నిర్ణయం. కర్ణాటకలో డీకే శివరాం సీఎం అనుకున్నారు.... కానీ సిద్ద రామయ్య సీఎం అయ్యారు. ప్రభుత్వం ఏర్పాటు అయ్యేంత సీట్లు కాంగ్రెస్‌కు వస్తాయి" అని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు ప్రజల్లోకి వెళ్లాయన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లతో నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారన్నారు. 18 ఏళ్ళ యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించింది రాజీవ్ గాంధీ అని అన్నారు. బీఆర్ఎస కొత్త సినిమాను ప్రజలు నమ్మరని.. ఈ ఎన్నికలలో బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన బుద్ది చెబుతారన్నారు. "నన్ను ఆంధ్రాకు ఆహ్వానించారు... సంతోషం అనిపించింది" అని అన్నారు. ఓట్లకు డబ్బులు పంచి గెలుద్దాం అనుకునే వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని తెలిపారు. అసమర్ధ ప్రభుత్వాలు... ప్రజలను హింసించారని... మైనారిటీలు కాంగ్రెస్ వెంట ఉన్నారని మాజీ ఎంపీ అన్నారు. ఎంఐఎంకి మైనారిటీలు దూరం అయ్యారని.. మహ్మద్ అజారుద్దీన్ ప్రచారంలో పాల్గొంటున్నారని తెలిపారు. కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు. కడుతుండంగానే డబుల్ బెడ్ రూం ఇళ్ళు కూలిపోతున్నాయని మండిపడ్డారు. లక్షలాది మంది ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ళు కట్టించామని గుర్తుచేశారు. మహారాష్ట్ర పోయి సీఎం కేసీఆర్ రైతు బంధు అంటే నవ్వు



వస్తుందన్నారు. రైతుల చేతులకు బేడీలు వేసిన చరిత్ర టీఆర్ఎస్ ది అని విమర్శించారు. భవిష్యత్తు ఉండాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కేటీఆం ఐటీ కింగ్ అంటా... వాస్తవాలను మరిచిపోవద్దన్నారు. ఓటు సామాన్యుడికి బ్రహ్మాస్త్రమన్నారు. సంభాని, ఎడవల్లి కృష్ణ పార్టీ మారటం బాధ కలిగించిందన్నారు. కమ్యూనిస్టులతో పొత్తులపై భట్టి విక్రమార్క చర్చలు జరిపారని.. భవిష్యత్తులో మళ్ళీ కాంగ్రెస్ గూటికి చేరుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు అరెస్టు చేయడం బాధాకరమన్నారు. టీడీపీ పోటీ చేయకపోవడం... మద్దతు ప్రకటించటం... సీపీఐ కూడా మద్దతు ప్రకటించటం సంతోషమని రేణకా చౌదరి పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# స్కిల్ కేసులో చంద్రబాబుకు భారీ ఊరట

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుకు ఏపీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసులో చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ లభించింది. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసినట్లు హైకోర్టు తీర్పు వెల్లడించింది. ఈనెల 29 నుంచి బెయిల్‌కు అంతకుముందు ఉన్న షరతులన్నింటినీ తొలగిస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. ఈనెల 28లోపు చంద్రబాబు హెల్త్ రిపోర్టును విజయవాడ ఏసీబీ కోర్టు జడ్జికి సమర్పించాలని ఆదేశించింది. ఈనెల 29 నుంచి చంద్రబాబు రాజకీయ ర్యాలీల్లో నేరుగా పాల్గొనవచ్చని వెల్లడించింది. దీంతో ఏపీ వ్యాప్తంగా టీడీపీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఇప్పటికే స్కిల్ కేసులో చంద్రబాబుకు ఇచ్చిన రిమాండ్ ఆర్డర్ సస్పెండ్ చేయాలని, ఎసిబిక్వాష్ చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా గతంలోనే వాదనలు పూర్తయ్యాయి. గత నెలలో తీర్పును సుప్రీంకోర్టు ధర్మాసనం రిజర్వ్ చేసింది. దీపావళి సెలవుల అనంతరం తీర్పు ప్రకటిస్తామని ధర్మాసనం చెప్పింది. రేపో, మాపో సుప్రీం ధర్మాసనం తీర్పు ప్రకటించ నుంది. స్కిల్ డెవలప్‌మెంట్ అక్రమ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుకు విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. దీంతో 53 రోజుల పాటు చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. అయితే అనారోగ్య కారణాలతో చంద్రబాబుకు హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. ఈనెల 28 వరకు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. ఇటీవల స్కిల్ కేసులో చంద్రబాబు రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో మూడు రోజుల పాటు వాదనలు జరిగాయి. చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, సీఐడీ తరపున ఏఏజీ పొన్నవొలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. 2021 డిసెంబర్ 9న స్కిల్ కేసు నమోదు చేశారు. 2023 సెప్టెంబర్ 9న చంద్రబాబును సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో చంద్రబాబును ఎ37గా సీఐడీ చేర్చింది. ఈ క్రమంలో హైకోర్టు అనారోగ్య కారణాలతో ఈ కేసులో ఇప్పటికే మధ్యంతర బెయిల్ పై ఉన్న ఆయనకు పూర్తి బెయిల్ మంజూరు చేస్తూ న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జున్ రావు తీర్పు వెలువరించారు. ఈ నెల 28న చంద్రబాబు రాజమహేంద్రవరం జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. మధ్యంతర బెయిల్ మంజూరు సమయంలో విధించిన షరతులు ఈ నెల 28 వరకే వర్తిస్తాయని, 29 నుంచి రాజకీయ ర్యాలీలు, సభలు, ప్రెస్ మీట్లలో చంద్రబాబు పాల్గొనవచ్చని న్యాయమూర్తి తెలిపారు. అయితే, ఈ నెల 30న ఏసీబీ కోర్టు ముందు చంద్రబాబు హాజరు కావాలని ఆదేశించారు. చికిత్సకు సంబంధించిన నివేదికను ఏసీబీ కోర్టులో అందించాలని సూచించారు. సెప్టెంబర్ 9న స్కిల్ కేసులో చంద్రబాబును ఏపీ సీఐడీ అరెస్ట్ చేయగా పలుమార్లు బెయిల్ పై విచారణలు వాయిదా పడ్డాయి. అనంతరం, అనారోగ్య కారణాల రీత్యా ఆయనకు చికిత్స కోసం అక్టోబర్ 31న 4 వారాల మధ్యంతర బెయిల్ హైకోర్టు మంజూరు చేసింది. ఈ క్రమంలో ప్రస్తుతం చంద్రబాబు షరతులతో కూడిన బెయిల్ పై బయట ఉండగా పూర్తి బెయిల్ మంజూరైంది. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబు హయాంలో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ ఏపీ సీఐడీ సెప్టెంబర్ 9న ఆయన్ను అరెస్ట్ చేసింది. అదే రోజు ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది.సెప్టెంబర్ 22 వరకూ రిమాండులో ఉన్న చంద్రబాబును, 2 రోజుల పాటు సీఐడీ కస్టడీకి అప్పగించారు. అనంతరం సెప్టెంబర్ 24న మరోసారి బాబుకు రిమాండ్ విధించిన కోర్టు అక్టోబర్ 5 వరకూ దాన్ని కొనసాగించింది. అనంతరం విచారణ అనంతరం అక్టోబర్ 19 వరకూ చంద్రబాబుకు జ్యుడీషియల్ రిమాండ్ ను ఏసీబీ న్యాయస్థానం పొడిగించింది. సుమారు 4 వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన న్యాయస్థానం, నవంబర్ 24న సాయంత్రం చంద్రబాబు సరెండర్ కావాలని ఆదేశించింది. ఆయనకు అందించిన వైద్యం వివరాలను నివేదికలో సమర్పించాలని ఆదేశించింది. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో యూనివర్సిటీలు, ఇంజినీరింగ్ కాలేజీలు కలిపి మొత్తం 40 చోట్ల 'స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు' ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అందుకోసం రూ.3,611.05 కోట్లతో సీమెన్స్, డిజైన్‌టెక్ సంస్థలతో ఏపీఎస్ఎస్‌డీసీ ఒప్పందం కుదుర్చుకుంది. సీమెన్స్, డిజైన్ టెక్ సంస్థ గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద 90 శాతం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులు సమకూర్చాలి. ఈ మేరకు 2017 జూన్ 30న జీవో 4ను టీడీపీ ప్రభుత్వం జారీ చేసింది. కానీ జీవో 4కు విరుద్ధంగా ఒప్పందం చేసుకునేలా ఏపీఎస్ఎస్‌డీసీ డైరెక్టర్‌గా ఉన్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కె.లక్ష్మీ నారాయణ, ఎండీ?సీఈవోగా ఉన్న గంటా సుబ్బారావు చక్రం తిప్పారని సీఐడీ ఆరోపించింది. రూ.100 స్టాంప్ పేపర్‌పై ఒప్పందం చేసుకున్నారు. అందులో తేదీ కూడా వేయ లేదని సీఐడీ చెప్పింది. రూ.3,611.05 కోట్ల విలువ మేరకు కాంట్రాక్టును ఎలా నిర్ధారించారన్నదీ కూడా లేదని సీఐడీ చెబుతోంది. సీమెన్స్, డిజైన్ టెక్ సంస్థలు సమకూర్చాల్సిన 90 శాతం నిధులను ఏ విధంగా లెక్కించారన్నదీ చెప్పనే లేదు. సంబంధిత మొత్తం వేయాల్సిన చోట ఖాళీగా వదిలేశారని సీఐడీ ఆరోపించింది. జీవో ప్రకారం 90 శాతం నిధులు వెచ్చించాలన్న విషయాన్ని సీమెన్స్, డిజైన్ టెక్ కంపెనీలు పట్టించుకోలేదు. అయినా సరే ప్రభుత్వం మాత్రం తన వాటాగా చెల్లించాల్సిన 10 శాతం నిధులను జీఎస్టీతో సహా మొత్తం రూ.371 కోట్లు చెల్లించేసింది. అసలు పనులు చేయకుండానే నిధులు ఎలా చెల్లిస్తారని అప్పటి ఆడిట్ అకౌంటెంట్ జనరల్ దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసినా సరే చంద్రబాబు ప్రభుత్వం పట్టించు కోలేదని సీఐడీ ఆరోపించింది.

# విశాఖ ప్రమాద ఘటనపై సిఎం జగన్ దిగ్భ్రాంతి

## ప్రమాదంపై తక్షణ విచారణకు ఆదేశం

## బాధితులకు అండగా ఉంటామని హామీ

**అమరావతి,నవంబర్20(మరోఉదయం న్యూస్):**

విశాఖ ఫిషింగ్ హార్బర్ ప్రమాదంపై సీఎం జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో బాధితులను ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదంపై పూర్తి స్థాయి విచారణ జరిపి, కారణాలు అన్వేషించాలని నిర్దేశించారు. బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు అండగా ఉండాలని, వారికి తగు సహాయం చేయాలని సూచించారు. సీఎం ఆదేశాల మేరకు మంత్రి సీదిరి అప్పలరాజు ప్రమాద స్థలానికి వెళ్లి పరిశీలించారు. కాగా, ఆదివారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో 60కి పైగా బోట్లు దగ్ధం కాగా భారీగా ఆస్తి నష్టం సంభవించింది. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు అప్రమత్తం అయినప్పటికీ ఆస్తి నష్టాన్ని తగ్గించలేకపోయారు. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది 4 ఫైరిరజన్లు, ఓ ఫైర్ టగ్ నౌకతో మంటలు అదుపులోకి తెచ్చారు. బోట్లలో ఉండే ఇంధనంతో మంటలు మరింత వ్యాపించాయి. ఎలాంటి ప్రాణ నష్టం లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పలువురు బోట్లను సముద్రంలోకి తీసుకెళ్లడంతో కొంత నష్టం తగ్గిందని పేర్కొంటున్నారు. విశాఖ ఫిషింగ్ హార్బర్ ప్రమాదంతో స్థానిక మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. ప్రమాదంలో జీవనాధారమైన తమ బోట్లు దగ్ధం కావడంతో బోరున విలపించారు. ఒక్కో బోటు ఖరీదు రూ.40 లక్షల నుంచి రూ.50 లక్షలు ఉంటుందని రూ.కోట్లల్లో నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి ప్రమాదాలు చూడలేదని చెప్పారు. ఈ క్రమంలో ఫిషింగ్ హార్బర్ ప్రధాన గేటు వద్ద నిరసన చేపట్టారు. ప్రమాద స్థలాన్ని సీఎం సందర్శించి తమకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమాద స్థలంలో సీసీ కెమెరాల ద్వారా మరిన్ని వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. నిందితులు

మరో ఉదయం

# తటస్త దేశంగా మారుతున్న మాల్దీవులు

**మాలే, నవంబర్ 20 (మరోఉదయం న్యూస్):**

ముందు అనుకున్నట్టే.. తమ దేశంలోని భారతదేశ సైనికుల్ని ఉపసంహరించుకోవాలని మాల్దీవుల నూతన అధ్యక్షుడు మహమ్మద్ ముయిజు కోరారు. భారత ప్రభుత్వం తరఫున కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుతో జరిగిన మర్యాదపూర్వకంగా భేటీలో ఈ విష యం తెలిపారు. భారత అనుకూల వైఖరి నుంచి బయటకు వచ్చ తటస్త విధానం అనుసరించేందుకే ఆయన ఈ ప్రకటన చేశారు. భారత్‌తో స్నేహపూరితంగా ఉన్న ఇబ్రహీం మహమ్మద్ సొలిహ్ ప్రస్తు త ఎన్నికల్లో ఓడిపోవటంతో మాల్దీవుల వైఖరి మారింది. 2013-18 మధ్య మాల్దీవుల అధ్యక్షునిగా ఉంటూ చైనాతో సన్నిహిత సంబంధాలు కొనసాగించిన అబ్దుల్లా యమీన్‌కు ముయిజు సన్నిహితు డు. ఆసియాలో అతి పెద్ద దేశాలైన చైనా, భారత్‌ల మధ్య వివాదాలను దృష్టిలో పెట్టుకుని ఆయన తమది చిన్న దేశమనీ, పొరుగువారితో శత్రుత్వాన్ని పెట్టుకోలేమని తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పష్టంచేశారు. దౌత్యరంగంలో తలపండిన వ్యక్తిగా ఆయన ఈ మాట అన్నారేమోననిపిస్తోంది. ప్రపంచంలో ఏప్రాంతంలో చూసినా పెద్ద దేశాల మధ్య ఘర్షణ లో చిన్నదేశాలు నలిగి పోతున్నాయి. ఆయుధాలు, చమురు సరఫరాల పేరిట చిన్న దేశాలను లొం గ దీసుకోవాలని పెద్దదేశాలు ప్రయ త్నిస్తున్నాయి. భారత్ అలాంటిది కాదని తెలుసున్నా, తమ దే శం తటస్థ వైఖరిని అనుసరిస్తుందని చాటడానికి భారత సైనికులను పంపివేస్తామన్న ప్రకటన చేశారు. ఆ ప్రకటనతో మాల్దీవులు చైనా పంచన చేరబోతోందన్న కథనాలు వెలువడ్డాయి. పైగా, ఆసియాలో చిన్న దేశాలను ఏదో ప్రయోజనాలను ఆశపెట్టి తన వైపు తిప్పుకోవడానికి చైనా ప్రయత్నస్తోంది. ఇందుకు ఉదాహరణలుగా శ్రీలంక, నేపాల్, భూటాన్‌లకు గాలం వేయడానికి చైనా చేస్తున్న ప్రయ త్నాలను గురించి చెప్పవచ్చు. తమ దేశం నుంచి భారత్ దళాలను పంపివేసి చైనీస్ దళాలను ఆ యన అనుమతిస్తారన్న కథనాలు కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలో భారత్‌తో శత్రుత్వం ఏర్పడు తుందేమోన్న బెదురు ఆయనలో కలిగి ఉండవచ్చు. అది సహజం కూడా. భారత్ నుంచి మాల్దివులు అనేక ప్రయోజనాలను పొందుతోంది. మధ్య ఆసియా నుంచి తూర్పు ఆసియాకు వెళ్ళే కీలక మైన సముద్ర మార్గం మాల్దీవులకు సమీపంలోనే ఉంది. భారత్ సహకారంతో ఏర్పాటు చేసిన రాడార్ స్టేషన్లు, నిఘా విమాన వ్యవస్థలు మాల్దిటవులకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే, మాల్దీవులకు చైనా నుంచి కన్నా భారత్ నుంచే ఎక్కువ సాయం అందుతోంది. ఇందు లో సాంకేతిక సాయం చాలా విలువైనది. ఆ విషయం మహ్మద్ మయిజ్జుకి తెలుసు. అందుకే, భా రత్ తమను దూరంగా పెడుతుందేమోనన్న వెరపుతో ఈ తాజా ప్రకటన చేసి ఉంటారు. అంతే కాక,

చైనా మిత్ర దేశంగా ముద్ర వేయించుకోవడానికి ఇష్టపడదు. ప్రస్తుతపరిస్థితుల్లో చైనాకు దూరంగా ఉండటమే మంచిదన్న అభిప్రాయం ఆసియా దేశాల్లో స్థిరపడుతోంది. మాల్దీవుల్లో భారత సిబ్బంది ప్రస్తుతం 75 మంది వరకూ విధులను నిర్వహిస్తున్నారు. మాల్దివులకు మాత్రమే కాకుండా, చిన్న దే శాలన్నింటికీ భారత్ మౌలిక సదుపాయాల కల్పనలో



తోడ్పడుతోంది. ఆధునిక కాలంలో మౌలిక స దుపాయాల ప్రాధాన్యం బాగా పెరిగింది. ముఖ్యంగా, రేవులు, రహదారుల నిర్మాణాలలో భారత్ సహాయ, సహకారాలను చిన్నదేశాలు ఆశిస్తున్నాయి. చిన్నదేశాల అవసరాలు, ఆకాంక్షలను కనిపెట్టి వాటికి గోరంత సాయం అందించి కొండంత ప్రతిఫలాన్ని పొందాలని చైనా చూస్తోంది. ఈ విషయం తెలియకనే శ్రీలంక చైనా ఉచ్చులో పడింది. దాని నుంచి బయట పడటానికి ఇప్పుడు నానా తంటా లు పడుతోంది. శ్రీలంక మాజీ అధ్యక్షుడు రాజ పక్స నిర్వాకం వల్ల చైనా వలలో పడింది. దాని నుం చి బయటపడేందుకు ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమ సింఘే తీవ్రంగా కృషి చేస్తున్నారు. అలాగే, నేపాల్‌లో పూర్వపు ప్రధాని కేపీ శర్మ ఓలి ప్రదర్శించిన అత్యుత్సాహంవల్ల చైనాకి బాగా దగ్గర య్యింది. ప్రస్తుత ప్రధాని పుష్పకమల్ అలియాస్ ప్రచండ తమ దేశం తటస్థ దేశమనిపించు కోవడా నికి నానా తంటాలు పడు తున్నారు. ఇటీవల భూటాన్‌ని కూడా వలలో వేసుకోవ డానికి చైనా ప్రయ త్నాలు ప్రారంభించింది. భారత్‌తో సన్నిహితంగా ఉన్న ఈ దేశాలన్నింటినీ తన వలలో వేసుకోవడా నికి చైనా తీవ్ర యత్నాలు సాగిస్తోంది. ఈ నేపథ్యంలో మాల్దివుల కొత్త అధ్యక్షుడు మహ్మద్ మయి జ్జుని మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఈ విషయాన్ని గ్రహించడం వల్లనే ఆయన తమ దేశానికి భారత్, చైనాలు సమానమేనన్న ప్రకటన చేయాల్సి వచ్చింది. ఆగ్నేయాసియా దేశాలతో నూ, జపాన్‌తోనూ ఉన్న సాన్నిహిత్యం దృష్ట్యా భారత్ పలుకుబడి పెరిగింది. చనాకి వ్యతిరేకంగా ఏర్పడిన క్వాడ్ కూటమి వల్ల కూడా భారత్‌పై ఆధారపడే దేశాల సంఖ్య పెరిగింది. ఇవన్నీ దృష్టిలో ఉంచుకునే మహ్మద్ మయిజ్జు భారత్‌కి ఆగ్రహం కలిగించరాదని తాజా ఇంటర్వ్యూలో ఈ ప్రకటన చేసి ఉంటారు.

# విశాఖ ఫిషింగ్ ఆర్బర్‌లో భారీ అగ్ని ప్రమాదం

### 60 బోట్లు పూర్తిగా దగ్ధమైనట్లు సమాచారం

### ప్రమాదంలో తప్పిన ప్రాణనష్టం

### మత్స్యకారుల బోట్ల దగ్ధంతో జాలర్ల ఆందోళన

### విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్

### ప్రమాద ఘటనపై రంగంలోకి దిగిన పోలీసులు

**విశాఖపట్టణం,నవంబర్20(మరోఉదయం న్యూస్):**

విశాఖ ఫిషింగ్ ఆర్బర్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. వేకువ జామున ఒక్కసారిగా చెలరేగిన మంటలకు 60కిపైగా బోట్లు తగలబడిపోయినట్టు స్థానికులు చెబుతున్నారు. స్థానికంగాఉండే ప్రజలు వెంటనే అప్రమత్తం అయినప్పటికీ ఆస్తినష్టాన్ని తగ్గించలేకపోయారు. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అగ్నిమాపక కేంద్రాలకు కూడా సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. కొన్ని గంటల పాటు మంటలు ఎగసిపడుతూనే ఉన్నాయి. ఇది ప్రమాదంలా లేదని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చేసిన పనిగా స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి విచారణ జరిపించాలని

కోరుతున్నారు. స్థానిక మత్స్యకారులకు ఈ బోట్లే ప్రధాని జీవనాధారం. రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో బోట్లు కాలిపోవడంతో వాళ్లంతా బోరున విలపిస్తున్నారు. ఒక్కో బోటు ఖరీదు 40 నుంచి 50 లక్షల రూపాయలు ఉంటుందని అంటున్నారు. ఈ బోట్ల వల్ల కోట్లలో నష్టం వాటిల్లిందని చెబుతున్నారు. బోట్లలో ఉండే ఇంధనంతో మంటలు మరింత వ్యాపించాయి. ఎలాంటి ప్రాణ నష్టం లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కాగా, అగ్ని ప్రమాదంపై సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. రాత్రి ఫిషింగ్ హార్బర్ లో ఓ యూట్యూబర్ మద్యం పార్టీ ఏర్పాటు చేసి, మద్యం మత్తులో ఘర్షణ పడినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో బోటుకు నిప్పు పెట్టినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పరారీలో ఉన్న సదరు యూట్యూబర్, అతని స్నేహితుల కోసం పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. వారిని పట్టుకుని విచారిస్తే అసలు విషయం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రమాద స్థలంలో సీసీ కెమెరాల ద్వారా మరిన్ని వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ప్రమాద స్థలాన్ని జేసీ, అధికారులు పరిశీలించారు. ఘటనపై దర్యాప్తు జరుగుతోందని, నిందితులు ఎంతటి వారైనా వదిలి పెట్టమని, ఆస్తి నష్టంపై పూర్తి స్థాయి అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతానికి 60 వరకు బోట్లు కాలిపోయాయని చెబుతున్నప్పటికీ ఈ సంఖ్య మరింత ఎక్కువ ఉంటుందని మరికొన్ని పాక్షికంగా దెబ్బతిన్నట్టు చెబుతున్నారు. అధికారులు వెళ్లి పరిశీలిస్తే కాని ఎంత నష్టం చెప్పలేని పరిస్థితి ఉందని మత్స్యకారులు అభిప్రాయపడుతున్నారు. ప్రమాద ఘటనతో బోటు ఓనర్లు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి ప్రమాదాలు చూడలేదని అంటున్నారు. ప్రమాదంలో జీవనాధారమైన తమ బోట్లు కాలిపోవడంతో కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ క్రమంలో ఫిషింగ్ హార్బర్ గేట్ వద్ద నిరసన చేపట్టారు. ప్రమాద ఘటనా స్థలాన్ని సీఎం జగన్ సందర్శించి తమకు స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నష్ట పరిహారం వెంటనే ఇవ్వాలని ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో పరిస్థితి కాస్త ఉద్రిక్తంగా మారింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు మత్స్యకారులకు సద్ది చెప్పారు. మరోవైపు, ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం పూర్తి స్థాయి విచారణకు ఆదేశించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించాలని మంత్రి సీదిరి అప్పలరాజును ఆదేశించారు. ఈ ప్రమాదంపై సీఎం జగన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో బాధితులను ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదంపై పూర్తి స్థాయి విచారణ జరిపి, కారణాలు అన్వేషించాలని నిర్దేశించారు. బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు అండగా ఉండాలని, వారికి తగు సహాయం చేయాలని సూచించారు. సీఎం ఆదేశాల మేరకు మంత్రి సీదిరి అప్పలరాజు ప్రమాద స్థలానికి వెళ్లి పరిశీలించారు. మత్స్యకారులు ఆయనకు తమ గోడు వెల్లబోసుకున్నారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ మేకపోతు గాంభీర్యం..

## బిజెపి ఓటు బ్యాంకే లేదు - మంత్రి హరీశ్‌రావు

**మెదక్, నవంబర్20(మరోఉదయం న్యూస్):**

కాంగ్రెస్, బీజేపీలు రెండూ తోడు దొంగలని మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ప్రజలను ఓట్లడిగే హక్కు వారికి లేదన్నారు. బీజేపీ ప్రజలకు ఏమన్నా ఇచ్చిందంటే అది జీఎస్టీనేనని చెప్పారు. ఈ నెల 26న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను దుబ్బాకలో జరుగునున్నది. ఈనేపథ్యంలో సభా ఏర్పాట్లను మంత్రి హరీశ్ రావు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. బీజేపీ నాయకులు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. సొంత పార్టీ నాయకులకే బీజేపీపై నమ్మకం లేదని, మరి ప్రజలకెలా విశ్వాసముంటుందని ప్రశ్నించారు. వారు చెప్పే మాటలన్నీ నీటిమీద రాతలేనని విమర్శించారు. బీజేపీ మ్యానిఫెస్టో ఒక అబద్ధమని విమర్శించారు. గత ఎన్నికల్లో బీజేపీ గెలిచింది ఒక్క సీటేనని, ఈసారి డకౌటో లేదా ఒకటి రెండుకు సీట్లు గెలిచేది లేదన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటుచేస్తుందని సందేహం వ్యక్తంచేశారు. ప్రజల ఆకాంక్షలను ఏవిధంగా నెరవేస్తుందని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టేలా, మోసం చేసేలా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారని చెప్పారు. ప్రజలకు కూడా ఒక స్పష్టత వచ్చిందని, అభివృద్ధి కావాలంటే కేసీఆర్ రావాలన్నారు. 24 గంటల కరెంటు కావాలన్నా, కాళేశ్వరం నీళ్లు రావాలన్నా కేసీఆర్ రావాలంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు బీజేపీ ఏమన్నా ఇచ్చిందంటే అది జీఎస్టీనేని విమర్శించారు. చేనేత కార్మికులపై జీఎస్టీ వేసిందని, గ్యాస్ సిలిండర్ ధరలు పెంచిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. పేద ప్రజలకు అన్యాయం చేసే పార్టీ బీజేపీ అని ఆగ్రహం వ్యక్తంచేశారు. హ్యాండ్లూం బోర్డును రద్దుచేసిందెవరు, బీడీ కార్మికులు, నేతన్నల నడ్డి విరిచిందెవరని ప్రశ్నించారు. బీడీ కట్టలపై జీఎస్పీ వేసి కార్మికుల పొట్టమీద కొట్టిందన్నారు.

కాంగ్రెస్, బీజేపీలు బీడీ కార్మికులకు అన్యాయం చేశాయని వెల్లడించారు. బీడీ కట్టలపై పుర్రెగుర్తు పెట్టిన కాంగ్రెస్ పార్టీకి, జీఎస్టీ వేసిన బీజేపీకి బీడీ కార్మికులను ఓట్లడిగే నైతిక హక్కులేదన్నారు. రెండు పార్టీలు బీడీ కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేశాయని పేర్కొన్నారు. కానీ నెలనెలా రూ.2 వేల పెన్షన్ ఇచ్చి సీఎం కేసీఆర్ వారిని కడుపులో పెట్టుకుని చూసుకుంటున్నారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే బీడీ కార్మికుల పెన్షన్ రూ.5 వేలకుపెంచుకోబోతున్నామన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు చేశారని తెలిపారు.

# విశాఖ ఘటనపై పవన్ కళ్యాణ్ ఆందోళన

### బాధితులను ఆదుకోవాలని డిమాండ్

**అమరావతి,నవంబర్20(మరోఉదయం న్యూస్):**

విశాఖపట్నంలోని ఫిషింగ్ హార్బర్‌లో అగ్నిప్రమాదంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఫిషింగ్ హార్బర్‌లో అర్ధరాత్రి చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో 40 బోట్లు దగ్ధం కావడం దురదృష్టకరమన్నారు. ఈ ప్రమాదం వల్ల నష్టపోయిన బోట్ల యజమానులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వీటిపై ఆధారపడ్డ మత్స్యకారులకు జీవన భృతి అందించాల్సిన అవసరం ఉందన్నారు. విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంపై విచారణ చేపట్టాలని.. భద్రతాపరమైన అంశాలపై సమీక్షించి, పటిష్ట చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచార వాహనంలో తనిఖీలు

**హైదరాబాద్,నవంబర్20(మరోఉదయం న్యూస్):**

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎన్నికల ప్రచారానికి వినియోగిస్తున్న బస్సులో కేంద్ర ఎన్నికల బలగాలు సోమవారం తనిఖీలు నిర్వహించాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ జిల్లా మానకొండూరులో నిర్వహించనున్న బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరవనున్నారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణానికి ప్రగతి రథం బస్సు వెళ్తున్న సమయంలో కరీంనగర్ జిల్లా గుండ్లపల్లి టోల్‌గేట్ వద్ద కేంద్ర బలగాలు నిర్వహించాయి. బస్సును క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి బలగాలకు సిబ్బంది పూర్తిగా సహకరించారు. ఇదిలా ఉండగా.. సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇవాళ నాలుగు బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. మానకొండూరు, స్టేషన్‌ఘన్‌పూర్, నకిరేకల్, నల్గొండ నియోజకవర్గాల్లో జరుగనున్న ప్రజా ఆశీర్వాద సభలకు హాజరై ప్రసంగించనున్నారు.



# ముఖ్యమంత్రి రెండు చోట్ల పోటీ చేయడం విడ్డూరం : హనుమంతరావు

**ఖమ్మం,నవంబర్20(మరోఉదయం న్యూస్):**

కేసీఆర్ పది సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా ఉండి రెండు చోట్ల ఎందుకు పోటీ చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి. హనుమంతరావు ప్రశ్నించారు. తిరుమలాయపాలెం మండలం ఎలువారిగూడెం పాలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా వీహెచ్ మాట్లాడుతూ.. కేసీఆర్ తెలంగాణని బ్రాందీ షాపుల్లో నంబర్ వన్ చేశాడన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంట్‌లో కొట్లాడింది తామని.. తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ అని పేర్కొన్నారు. తెలంగాణ వస్తే దళితుణ్ణి ముఖ్యమంత్రి చేస్తానంటే నమ్మారన్నారు. ఆనాడు సోనియాగాంధీని పొగిడిన కేసీఆర్ ఈనాడు ఆమెను తిడుతున్నాడని వీహెచ్ అన్నారు. రాహుల్ గాంధీ తిరుగుతుంటే ఎందుకు వస్తున్నాడని అడుగుతున్నారని.. మీరెందుకు మహారాష్ట్ర పోయారని ప్రశ్నించారు. అన్నం పెట్టే రైతన్నకు ఖమ్మంలో కేసీఆర్ సంకెళ్లు వేయించాడన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. మీరందరూ హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని వీహెచ్ అన్నారు.



# విశాఖ ప్రమాదంపై లోకేశ్ దిగ్భ్రాంతి

### పూర్తిస్థాయి విచారణ జరపాలని వినతి

**అమరావతి,నవంబర్20(మరోఉదయం న్యూస్):**

విశాఖ షిప్ యార్డులో జరిగిన అగ్నిప్రమాదంలో మత్స్యకారులకు చెందిన 40బోట్లు, కోట్లాది రూపాయల మత్స్యసంపద అగ్నికి ఆహుతికి కావడం బాధ కలిగించిందని టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. అత్యంత సున్నితమైన షిప్ యార్డు ప్రాంతంలో భద్రతాచర్యల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం దారుణమని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో నష్టపోయిన వారంతా రెక్కాడితే గానీ డొక్కాడని పేద మత్స్యకారులైనందున ప్రభుత్వం పెద్ద మనసుతో స్పందించి వారికి కొత్తబోట్లు, మెరుగైన నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు. అగ్నిప్రమాదంపై పూర్తిస్థాయి విచారణ నిర్వహించి, మరోసారి ఇటువంటివి పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతాచర్యలు చేపట్టాల్సిందిగా ప్రభుత్వాన్ని నారా లోకేష్ కోరారు.

# ప్రచారంలో రవిశంకర్‌కు చెప్పుచూయించిన వ్యక్తి

### కాంగ్రెస్ నాయకులతో

### నాకు ప్రాణహాని : రవిశంకర్

**కరీంనగర్ : నవంబర్20(మరోఉదయం న్యూస్):**

బోయినపల్లిలో చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి రవి శంకర్‌కిఓ వ్యక్తి చెప్పు చూపించాడు. అయితే బీఆర్ఎస్ శ్రేణులు సదరు వ్యక్తిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రవిశంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌తో నాకు ప్రాణహాని ఉందన్నారు. కాంగ్రెస్ గూండాల నుంచి రక్షణ కల్పించాలన్నారు. పోలీసుల తీరు చాలా బాధాకరమని పేర్కొన్నారు. తనకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు వీడియోలు తీస్తున్నారని రవి శంకర్ పేర్కొన్నారు. నీలోజిపల్లి గ్రామంలో తనపై దాడికి ప్రయత్నిస్తే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాపాడారన్నారు. ఎన్నికల కమిషన్ ఏం చేస్తుందని ప్రశ్నించారు. ప్రశాంతంగా ఉన్న చొప్పదండిని గుండాల చేతుల్లోకి తీసుకెళ్తున్నారని రవి శంకర్ పేర్కొన్నారు.

# కెసిఆర్ చెబుతున్నవన్నీ అబద్ధాలే : మునియప్ప

**హైదరాబాద్,నవంబర్20(మరోఉదయం న్యూస్):**

తమ రాష్ట్రంలో ఐదు గ్యారంటీలు ఇస్తున్నామని.. అయితే తాము ఇవ్వడం లేదని తెలంగాణ సీఎం కేసీఆర్ చెబుతున్నవన్నీ అబద్ధాలేనని కర్ణాటక మంత్రి మునియప్ప తెలిపారు. నేడు ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. దేశంలో మొదటిసారి గృహలక్ష్మి పథకాన్ని కర్ణాటకలో ప్రవేశపెట్టామన్నారు. కేసీఆర్ పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏం చేశారని ప్రశ్నించారు. ప్రధాని మోదీకి దళిత వర్గాలకి ఏమైనా మంచి చేయాలని ఉంటే ముందు ఆర్డినెన్స్ చేసి పార్లమెంట్‌కి తీసుకురావాలన్నారు. అక్కడ కాంగ్రెస్ సపోర్ట్ చేస్తుందని మునియప్ప తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చెప్పేవి చేస్తుందన్నారు. కర్ణాటకలో చెప్పింది వంద రోజులోనే అమలు చేశామని మునియప్ప తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తోందన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ని ఆదరించాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాజశేఖర్ ఉన్నపుడు అభివృద్ధి ఎట్లా జరిగిందో మీకు తెలుసని పేర్కొన్నారు. కేసీఆర్ పాలన అంతా అవినీతిమయమని మునియప్ప విమర్శిచారు.



# విశాఖ ప్రమాదంలో బాధితులకు అండ

### ప్రమాద ఘటనా స్థలిని పరిశీలించిన మంత్రి

### ఆకతాయిల పనిగా మంత్రి సిదిరి వెల్లడి

**విశాఖపట్నం,నవంబర్20(మరోఉదయం న్యూస్):**

విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని మంత్రి సిదిరి అప్పలరాజు అన్నారు. ఫిషింగ్ హార్బర్లో ప్రమాదానికి గురైన బోట్లను మంత్రి సిదిరి అప్పలరాజు, మాజీ మంత్రి అవంతి, జిల్లా కలెక్టర్ మల్లికార్జున్, పోలీస్ కమిషనర్ మత్స్యశాఖ అధికారులు పరిశీలించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. కొంతమంది ఆకతాయిలు చేసిన పనికి, మత్స్యకార కుటుంబాలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. 36 బోట్లు పూర్తిగా, 9 పాక్షింగా దెబ్బతిన్నాయని తెలిపారు. డామేజ్ అయినా బోటు విలువ బట్టి 80శాతం నష్టపరిహారం చెల్లిస్తామని స్పష్టం చేశారు. ప్రమాదానికి గల కారకులను ఇప్పటికే అదుపులోకి తీసుకున్నామని.. వారికి కఠిన శిక్షలు తప్పవని అన్నారు. ప్రస్తుతం మత్స్యకారులు ఆందోళన చేపట్టింది గత ప్రభుత్వం హామీలు నెరవేర్చక ఆ భయంతో అని చెప్పుకొచ్చారు. ప్రమాదం చోటు చేసుకోవడానికి గల కారణం ఇక్కడ అనేక సంఖ్యలో ఎక్కువ బోట్లు ఉండడమన్నారు. డామేజ్ అయినా ప్రతీ బోటు యజమానికి మత్స్యకారుడికి న్యాయం చేయమని సీఎం చెప్పారని తెలిపారు. హార్బర్‌ల్లో ÷ర్ సేఫ్టీ, అవుట్ పోస్ట్ కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి సిదిరి అప్పలరాజు పేర్కొన్నారు.

మరో ఉదయం






# నాని అంటే చాలా ఇష్టం

ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం-1గా రూపొందిన చిత్రం సౌండ్ పార్టీ. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. జయ శంకర్ సమర్పణలో సంజయ్ శేరి దర్శకత్వం వహించారు. రవి పోలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీశ్యామ్ గజేంద్ర నిర్మాతలు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్ అంచనాలు పెంచిన ఈ చిత్రం వరల్డ్ వైడ్ గా ఈనెల 24న థియేటర్లలో విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్ర హీరోయిన్ హ్రితిక శ్రీనివాస్ మీడియాతో ముచ్చటించారు. సీనియర్ నటి ఆమని మా అత్త అవటంతో చిన్నప్పుడు నుంచి సినిమాలపై ఆసక్తి ఉండేదని, చైల్డ్ ఆర్టిస్ట్ గా కొన్ని సినిమాల్లో కూడా నటించానని, అల్లంత దూరాన సినిమా తర్వాత హీరోయిన్ గా తెలుగులో నాకు ఇది రెండో చిత్రమని ఇందులో నేను సిరి అనే ఇంపార్టెంట్ పాత్రలో నటించానని తెలిపింది. సంజయ్ గారు కథ చెప్పినప్పుడు ఎక్సైటింగ్ గా అనిపించిందని, ఇది ఒక కంప్లీట్ ఫన్ ఎంటర్టైనర్, కామెడీతో పాటు కంటెంట్ కూడా ఉంది. ప్రేక్షకులు కచ్చితంగా ఎంటర్టైన్ అవుతారని నమ్మకం ఉందని చెప్పుకొచ్చింది. క్రికెట్ లో ధోనీ లాస్ట్ లో వచ్చి ఎలా సిక్స్ లు కొడతారో అలా ఈ సినిమాలో నా పాత్ర ఉంటుందని డైరెక్టర్ అంటుంటారని, సినిమా క్లైమాక్స్ లో ఎవరూ ఊహించని ట్విస్ట్ ఇస్తానని, సీరియస్ క్యారెక్టర్ అయినా సిచువేషన్ మాత్రం చాలా కామెడీగా ఉంటుంది. నా రియల్ లైఫ్ కి రిలేటబుల్ గా ఈ పాత్ర ఉంటుందని తెలిపింది. అమాయకులైన తండ్రి కొడుకులు ఈజీ మనీ కోసం ఎలాంటి పనులు చేస్తారనేది ఈ సినిమా మెయిన్ కాన్సెప్ట్ కాగా ఈ పాయింట్ నే దర్శకుడు చాలా ఫన్నీగా చూపించారని. ఇందులో బిట్ కాయిన్ చాలా ఇంపార్టెంట్ రోల్ ప్లే చేస్తుందని తెలిపింది.

సన్నీకి టెలివిజన్ లో చాలా ఎక్స్పీరియన్స్ ఉంది. బిగ్ బాస్ లో ప్రేక్షకులు తనని ఎలా చూశారో సెట్ లోనూ ఆయన అలానే ఉంటారని, సౌండ్ పార్టీ టైటిల్ కి కరెక్ట్ ఎగ్జాంపుల్ గా నటించారని, సెట్ లో చాలా సపోర్ట్ చేశారని తెలిపింది. ఇందులో సిచువేషన్ కి తగ్గట్టుగా రెండు పాటలు మాత్రమే ఉంటాయని, డైరెక్టర్ సంజయ్ రైటింగ్ చాలా డిఫరెంట్ గా ఉంటుందన్నారు. జయశంకర్ ప్రెజెంటర్ గా ఉండడం ఈ సినిమాకు ప్లస్ అయిందని, నిర్మాతలు రవి, మహేంద్ర గజేంద్రలు చాలా సపోర్ట్ చేశారని పేర్కొంది. తెలుగులో నాకు నచ్చిన హీరోయిన్ సాయి పల్లవి. ఆమె చేసే రోల్స్ లాంటివి చేయాలని ఉంటుంది. హీరోల విషయంలో నాని అంటే నాకిష్టం".



# ఇండియాకు ప్రియాంక చోప్రా గుడ్‌బై?

బాలీవుడ్ సుందరి, మిస్ వరల్డ్ 2000, పద్మశ్రీ ప్రియాంకా చోప్రా గుడ్‌బై చెబుతుందా అంటే అవుననే వార్తలు బాగా వినిపిస్తున్నాయి. 2002లో తమిళ చిత్రంతో సినిమాల్లో అడుగుపెట్టిన ఆ అమ్మడు ఇక ఆ తర్వాత బాలీవుడ్‌లో అడుగుపెట్టి 2017 వరకు అగ్ర కథానాయికగా రాణించింది. 2017లో బే వాచ్ సినిమాతో హాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఈ అమ్మడు ఆ తర్వాత వరుసగా అక్కడి సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తు చేతి నిండా ఆఫర్లతో దూసుకుపోతున్నది. ఈ క్రమంలో 2018లో హాలీవుడ్ నటుడు, సింగర్ తనకన్నా చిన్నవాడైనా నిక్ జోనాస్‌ను వివాహం చేసుకున్న ఆమె అక్కడే స్థిరపడింది. ఇక అప్పటినుంచి బాలీవుడ్‌లో అడపాదడపా సినిమాలు చేస్తూ వస్తున్నది. 2021లో వచ్చిన వైట్ టైగర్ అనే సినిమాలో చివరగా కనిపించిన ఈ అమ్మడు పెళ్లి తర్వాత ఐదేండ్లలో చేసింది రెండు హిందీ సినిమాలే కావడం గమనార్హం. పూర్తిగా ఇంగ్లీష్ సినిమాలపైనే దృష్టి పెట్టిన ప్రియాంక ముంబైలోని దీంతో ముంబైలోని తన కలల సౌధమైన తన ఇంటిని అమ్ముకోవడమే కాక తన రెండు ప్రాపర్టీలను అమ్మేసినట్లు తెలుస్తోంది. అంధేరిలోని అపార్ట్‌మెంట్ తొమ్మిదో ఫ్లోర్‌ను దాదాపు రూ.6 కోట్లకు అమ్మగా 36 లక్షల స్టాంప్ డ్యూటీ చెల్లించినట్లు వార్తలు వచ్చాయి. , దీంతో పాటు మరో రెండు ఖాళఈ స్థలాలను కూడా అమ్మేశారని, ఈ వ్యవహారాలన్నింటినీ ప్రియాంక తల్లి మధు చోప్రా చూసుకున్నట్లు సమాచారం. దీంతో హిందీ ఇండస్ట్రీ వదిలి వెళుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతున్నది. తాజాగా ప్రియాంక హాలీవుడ్ స్టార్ నటుడు ఇద్రీస్ ఎల్బాతో కలిసి ఎడ్స్ ఆఫ్ స్టేట్ అనే యాక్షన్, కామెడీ చిత్రం చేస్తున్నది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రియాంక నెట్ వర్త్ రూ. 650 కోట్ల వరకు ఉంది.

# మమ్ముటి మా వర్క్‌ను ఫుల్ ఎంజాయ్ చేశారు : జ్యోతిక

ఏడు పదుల వయస్సు దాటినా ఆ ఛాయలేవీ కనిపించకుండా మెయింటైన్ చేసే వ్యక్తుల్లో టాప్‌లో ఉంటాడు మలయాళ స్టార్ హీరో మమ్ముట్టి. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న మమ్ముట్టి నటిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటి . మలయాళ లాంగ్వేజ్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ముంబై భామ జ్యోతిక ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఏవనీ ఃజీఎ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ నవంబర్ 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మమ్ముట్టి అండ్ జ్యోతిక టీం ప్రెస్ మీట్ ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా జ్యోతిక మాట్లాడుతూ.. మమ్ముట్టి హోంబ్యానర్‌లో పనిచేయడం చాలా సంతోషంగా ఉంది. ఇటీవలే ఐజీనినిబీతీ ౹౹నబీజీట సినిమా చూశా. ఆయన సినిమాలు చేసే విధానం అద్భుతంగా ఉంటుంది. మమ్ముట్టి ప్రయోగాలు చేసేందుకు ఎప్పుడూ రెడీగా ఉంటారు. విభిన్న సినిమాలు చేస్తుంటారు. మమ్ముట్టి సార్ తన పనిని చాలా ఎంజాయ్ చేస్తారని, ఆయనతో పనిచేయడం గౌరవంగా ఉందని చెప్పుకొచ్చింది జ్యోతిక. మమ్ముట్టి ఈ ఏడాది పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఏజెంట్ తో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పాడు. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఊహించని డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. మమ్ముట్టి హార్రర్ థ్రిల్లర్ జోనర్‌లో రాహుల్ శశీంద్రన్ డైరెక్షన్‌లో భ్రమయుగం చిత్రంలో నటిస్తున్నాడు. మరోవైపు గేమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న బజూక (ఃజీళినీనీఎజీ)లో కూడా నటిస్తున్నాడు. డీనో డెన్నిస్ కథనందిస్తూ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. మహి వీ రాఘవ్ డైరెక్షన్‌లో యాత్ర సీక్వెల్ యాత్ర 2లో కూడా నటిస్తున్నాడు.



# 24న ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఆదికేశవ

పంజా వైష్ణవ్ తేజ్ సినిమా 'ఆదికేశవ' ఈ నెల 24న విడుదలకి సిద్ధం అవుతోంది. శ్రీకాంత్ రెడ్డి దర్శకత్వం వహించి, శ్రీలీల కథానాయికగా చేసిన ఈ సినిమా షూటింగ్ సమయంలో వైష్ణవ్ తేజ్ ఆహారం విషయంలో ఆసక్తికరం అంశం బయటపెట్టాడు. వైష్ణవ్ తేజ్ లంచ్ లో ఏమి తింటాడో తెలిస్తే షాకవుతారు. పంజా వైష్ణవ్ తేజ్ ఈ నెల 24న విడుదలకి సర్వం సిద్ధం అయింది. శ్రీకాంత్ రెడ్డి మొదటి సారిగా ఈ సినిమా తో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. శ్రీలీల కథానాయిక, మలయాళం నటుడు జోజు జార్జి ఇందులో విలన్ గా కనపడనున్నాడు. ఈ సినిమాతో వైష్ణవ్ తేజ్ ని ఒక మాస్ నటుడిగా కూడా చూడొచ్చు. ఈ సినిమా ఇంతకు ముందే విడుదల కావలసి వుంది, కానీ ప్రపంచ క్రికెట్ కప్ 23 నిన్న ఆదివారం వరకు ఉండటంతో ఈనెల 24న విడుదల చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ సమయంలో కొన్ని ఆసక్తికరం అంశాలు చోటు చేసుకున్నాయి. వైష్ణవ్ తేజ్ షూటింగ్ జరిగే సమయంలో రోజూ మధ్యాహ్నం లంచ్ ఏమి తినేవాడో తెలిస్తే మీరు షాకువతారు. అతను బెండకాయ వేపుడు చేయించుకొని తెమ్మని అదే తినేవాడట. ఎందుకు అలా అంటే, 'బెండకాయ వేపుడు అంటే నాకిష్టం, అందుకని అది తినేవాడిని' అని చెపుతున్నాడు వైష్ణవ్ తేజ్. అయితే ఇదేదో ఒకరోజు, రెండు రోజులు కాదు, రోజూ బెండకాయ వేపుడు తినేవాడు వైష్ణవ్. లంచ్ సమయం వచ్చింది అంటే, షూటింగ్ లో ప్రత్యేకంగా బెండకాయ వేపుడు వైష్ణవ్ కి చేసేవారు. అయితే దానికి ఏమంత కష్టపడనవసరం లేదు. షూటింగ్ లో ఎలాగు వంట చేస్తారు, అప్పుడే ఈ బెండకాయ వేపుడు కూడాను. అది [illegible] ఎక్కువ [illegible] లేదు కూడాను.



Printed,Published and Owned by GILAKARA SRIDHAR,Printed at M/S Kakatiya Printers,H.No.24-91/72,73,74 IDA,Uppal,Uppal Mandal,Medchal-